


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు 10


### విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన

# అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయం

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని,అమరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం బహదూర్‌పురాలోని నెహ్రూ జూలాజికల్ పార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డి.జి.పి. డా. జితేందర్,పిసిసిఎఫ్. సువర్ణ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతోకల్సి ఆమె అమరవీరుల స్థూపంవద్ద పుష్పాగుచ్ఛాలు ఉంచి, ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మిగతా 2లో

### మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్

# ప్రారంభానికి సిద్ధం చేయాలి

**● త్వరలో వీటిని సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తాం ● జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఎన్ బీ టీ నగర్ లోని మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం బంజారాహిల్స్ డివిజన్ లోనీ ఎన్ బీ టీ నగర్ మహిళ భవన్ మరియు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పెండింగ్ పనులు పరిశీలించారు.మహిళ భవన్, ఫంక్షన్ హాల్, రోడ్డు పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు మేయర్ సూచించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకున్నారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆత్మ గౌరవంతో నిలబడేలా సీఎం రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు అనేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా నిలిచారని అన్నారు. వారి చేతుల మీదుగా ఎన్ బీ టీ నగర్ మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం కానుండడం సంతోషకం మన్నారు.మేయర్ బంజారాహిల్స్ లోనీ తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద 17 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే సీఎం సహాయక నిధి నుంచి 4 లబ్ధిదారులకు రూ లక్ష 94 వేలు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లబ్ధిదారుడికి రూ.2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

### గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశానని స్థానిక ఎమ్మెల్యే మాధవన కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని 60 లక్షల రూపాయలతో వరద కాలువ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో కేసీఆర్ నాయకత్వంలో ప్రతినిత్యం ఏదో ఒక చోట అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తూనే ఉండేవారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో కేటాయించిన నిధులను కూడా పక్కనపెట్టి పనులను పూర్తి చేయడం లేదని విమర్శించారు. గత పది ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో 90% పనులు పూర్తి చేసుకోబట్టి నియోజకవర్గంలో ఇప్పటికే పలు సిసి రోడ్లు, పార్కులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చెందిందని అన్నారు.. అతి త్వరలోనే పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కలగకుండా చూస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ

# సమగ్ర, సంతులిత, అభివృద్ధే ధ్యేయం

**రూ.19 కోట్లతో అభివృద్ధి పనులకు జగదీశ్వర్ గౌడ్,పూజిత గౌడ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ, శంకుస్థాపనలు**




మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.చంద్రనాయక్ తండా ,కాకతీయ హిల్స్, అయ్యప్ప సొసైటీ కాలనీలలో రూ. 9 కోట్ల 60 లక్షల 10 వేలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణ పనులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. అనంతరం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు మరియు హఫీజ్పేట్ ఫ్లైఓవర్ నుండి జల మండలి రిజర్వాయర్ వరకు, జనప్రియ నగర్ కాలనీలలో రూ. 9 కోట్ల 67 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, బీటీ రోడ్ల నిర్మాణం పనులకు, మిగతా 2లో

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం








శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందానగర్ ఎస్ఎన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో గురువారం బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, అనంతరం వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు విజ్ఞానాన్ని ప్రసాదించి తీర్చిదిద్దుతాడని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పి ఉత్తమమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. దేశ భవిష్యత్తు, సామాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్షేత్రస్థాయిలో ఆరోగ్యం-విద్య సమన్వయ కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఆరోగ్యంగా, విజ్ఞానవంతులుగా ఎదగడానికి తోడ్పడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్ల నరసింహ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీసీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, శేరిలింగంపల్లి మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటయ్య, బీ స్మార్ట్ స్టేట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీ భరత్ కుమార్, ట్రెజరర్ మునిందర్ రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ భీష్మ రెడ్డి, స్టేట్ మెంబర్ అస్లాం, సీనియర్ కరస్పాండెంట్ వాసుదేవ్ రావు, కిరణ్ కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జేవియర్ రాజు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ శంకర్, బీ- స్మార్ట్ ఆర్గనైజర్స్ ప్రెసిడెంట్ నిజాం అలీ ఖాన్, జనరల్ సెక్రటరీ వెంకట్, ట్రెజరర్ హిమబిందు, అడ్వైసర్ ఆచార్య, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రావు, జాయింట్ సెక్రటరీ జేసుదాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అఖిల్, తదితర స్కూల్ కరస్పాండెంట్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర, సంతులిత, అభివృద్ధే ధ్యేయం



**మొదటి పేజీ తరువాయి :** ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని,నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామన్న ఆయన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### శుభ్రతపై అధికారులకు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దిశానిర్దేశం



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ కార్యాలయం పరిధిలో డివిజన్ లోని రోడ్లు, కాలనీలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ కమిషనర్ శశికళ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు.కాలనీల్లో రోడ్లపై, గల్లీల్లో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, శానిటరీ సిబ్బంది పనితీరుపై అధికారులు నిఘా పెట్టాలని ఆదేశించారు. చెత్త ఎక్కడా పేరుకుపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఈ సమావేశంలో హెల్త్ %౮% శానిటేషన్ విభాగం ఏఎంఓహెచ్,ఎస్ ఎస్,ఎస్ఎఫ్ఏ,ఎస్ ఆర్ పి,రామ్‌కీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అపస్మారక స్థితిలో ఉన్న నిరాశ్రయుణ్ణి ఆదుకున్న ఉద్యోగి

### ప్రయాణ ఖర్చులు ఇచ్చి సొంత ఊరికి పంపించి ఉదారతను చాటుకున్న వైనం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి మున్సిపల్ సర్కిల్ నిజాంపేట రోడ్ లో ఫుట్ పాత్ పై అపస్మారక స్థితిలో పడి ఉన్న మహేష్ అనే వ్యక్తిని స్థానికులు కూకట్ పల్లి సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ భోగేశ్వర్లు కి సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న కూకట్ పల్లి సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాప గౌడ్ అతని వివరాలు సేకరించగా అతను ఒక విపత్కర పరిస్థితుల కారణంగా గత మూడు నెలల కింద హన్మకొండ నుండి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుసుకున్నారు. దాదాపు 55 సంవత్సరాల మహేష్ స్వస్థలం హనుమకొండ అతనికి వెనుక ముందు ఎవరూ లేరనీ అన్నయ్య కూతురు దగ్గర ఉంటున్నట్టు తెలుసుకున్నారు. ఎటు వెళ్లాలో నాకు ఏమీ తెలుస్తలేదనీ నన్ను ఎవరు ఆదుకుంటలేరనీ నా స్వస్థలానికి పంపిస్తే నేను వెళ్ళిపోతాన మహేష్ చెప్పగా ప్రాజెక్ట్ ఆఫీసర్ భోగేశ్వర్లు సూచనల మేరకు కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్ గురువారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టాండ్ నుండి హనుమకొండ బస్సు టికెట్ తీసి మహేష్ ని ఊరికి పంపి తన ఉదారతను చాటుకున్నాడు.

## విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన

# అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయం

**మొదటి పేజీ తరువాయి :** ప్రతి సంవత్సరం సెప్టెంబరు,11వ తేదీన 'అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రతి ఏటా సెప్టెంబరు,11వ తేదీన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇదే రోజున 1730వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయ్ తెగకు చెందిన 360 మంది ఖేజ్రి చెట్లు రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. అటవీ అమరవీరుల సంస్మరణ రోజు సందర్భంగా విధి నిర్వహణలో వన సంపద సంరక్షణకోసం జీవితాలను త్యాగం చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 1984 సంవత్సరంనుంచి ఇప్పటివరకు అటవీ సిబ్బంది ధైర్య,సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరాలకు పాల్పడిన నేరస్తులను పట్టుకోవడంలో,అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినవారిని, వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు. 2014నుంచి,2025 జూలై నెలవరకు టేకు ,మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను,10375 అటవీ భూ ఆక్రమణ కేసులనుకూడా పెద్ద సంఖ్యలో నమోదు చేయడం జరిగిందన్నారు. 2025 సంవత్సరంలో రూ.149.66 కోట్ల కలపకుగాను 96813 కేసులు నమోదు చేసి,రూ.51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందన్నారు. 18002 వాహనాలనుకూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందని,నేరస్తులు తెలియని కేసులు 29,858 నమోదుచేసి,రూ.67.13కోట్ల విలువ కలిగిన టేకు ,మారు జాతి కలపను స్వాధీన పర్చుకుని జప్తు చేయడం జరిగిందని ఆమె చెప్పారు. అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రజల భాగస్వామ్యంతో ఎన్నో పథకాలను ,చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. 174 బేస్ క్యాంపులు,62 చెక్ పోస్టులనుకూడా ఏర్పాటు చేయడం జరిగిందని, అడవి సరిహద్దుల నిర్వహణకు పశువులు అడవిలో చొరబడకుండా నియంత్రించే కాలువలు నిర్మించడం,సాయుధ పోలీసు దళాలు కలప అక్రమ రవాణాను అరికట్టడానికి తోడ్పాటును అందిస్తున్నామన్నారు. పి.డి.యాక్టు మేరకు టేకు అక్రమ రవాణాదారులనుకూడా అరెస్టు చేయడం జరుగుతుందని,అటవీ శాఖ సిబ్బంది, పోలీసు అధికారుల సహాయంతో ఇప్పటివరకు 5 కేసులు నమోదు చేశామన్నారు. పి.డి. యాక్టుకి తగిన సవరణలుచేపట్టి,నేరస్తులకు కఠినమైన శిక్షలు పడేలా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా 2118 వాహనాలు అందించామని, 2022 సంవత్సరంలో 1516 రిక్రూట్‌మెంట్‌కోసం అనుమతి ఇచ్చిందని,ఇతర పోస్టులు రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఉన్నాయని,అడవుల రక్షణ,స్మగ్లింగ్ కార్యకలాపాలను అరికట్టడంకోసం అనేక సమగ్రమైన వ్యూహాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి,పలువురు రాష్ట్ర ఉన్నతాధికారులు తదితరులుకల్సి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,అమరవీరుల స్తూపవంద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,డి.జి.పి. డా. జితేందర్,ప్రిన్సిపల్ సెక్రెటరి నదీమ్ అహ్మద్, పి.సి.సి. ఎఫ్. హెడ్ సువర్ణ, పి.సి.సి.ఎఫ్. వైల్డ్ లైఫ్ ఏలు సింగ్ మేరు,సి.సి.ఎఫ్. ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,,వివిధ విభాగాల అధికారులు పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోవివిధ విభాగాల ఫారెస్ట్ అధికారులు,రిటైర్డ్ ఉద్యోగస్తులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## సినీసంగీత విభావరిని విజయవంతం చేయండిః కొప్పరపు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీనటరాజ గాన కళావేదిక వ్యవస్థాపకులు, గాయకుడు కళాబంధు కొప్పరపు వెంకట్రావ్(రిటైర్డ్ డీఎం సివిల్ సప్లైస్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరిని నిర్వహిస్తున్నారు. ఈ వేడుక ఈనెల 19న చిక్కడపల్లి త్యాగరాయగానసభలో కళామారుతీ వేదికలో నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 3గం.ల నుండి రాత్రి 9గం.లవరకు సినీసంగీత విభావరి ఉంటుంది.. ఆర్.మూర్తి,జవహర్,రఘునాథ్‌శర్మ, శారద,అనురాధ, పీవీరమణ గాయనీ గాయకులు పాటలను ఆలపిస్తారు. ఎంవీరమణ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజవుతారు.ఔత్సామిక గాయనీ గాయకులను ప్రోత్సహించడమే స్నేహమే సంబరమే లక్ష్యంగా ఈ వేడుకను నిర్వహిస్తున్నామని కొప్పరపు పేర్కొన్నారు.

# గురుదేవోభవ 'అపర్ణ!'




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :నృత్య,సంగీత,ఆధ్యాత్మిక గురువు కళాజాగృతి బిరుదు పొందిన అపర్ణకు గురుదేవోభవ జాతీయ పురస్కారం లభించింది. ఈ వేడుక త్యాగ రాయగానసభలో గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్,యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి,డా.ప్రభాకరశాస్త్రి, డా.మల్లెపూల వెంకటరమణ తదితరులు అతిథులుగా హాజరై అపర్ణను అభినందించారు.



ఖైరతాబాద్ డివిజన్ ఓల్డ్ సి.ఐ. బి క్వార్టర్స్ లో రూ 10 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న సి.సి రోడ్డు పనులను జి.హెచ్.ఎం.సి డి.ఈ చైతన్య తో కలిసి పరిశీలించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ పి విజయ రెడ్డి. కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్, స్థానిక కాలనీవాసులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

## ఆత్మహత్యలు నివారించాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఆత్మహత్యలు నివారించాలని హయత్ నగర్ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమా అన్నారు. గురువారం మునుగనూరు ఎంజేఏ టీబీసీడబ్ల్యూఆర్ స్కూల్ అండ్ కాలేజ్ క్యాంపస్ లో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి సల్మా ఫాతిమా మాట్లాడుతూ ప్రపపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో ఆత్మహత్య ఒకటని, ఆర్థిక సమస్యలు, ప్రేమ వైఫల్యం, తీవ్ర మానసిక ఒత్తిడి ఆత్మహత్యలకు ప్రధాన కారణాలన్నారు. అలాంటి వారిని మోటివేశన్ చేయడంతో ఆత్మహత్యలు నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపురం సీఐ అశోక్ రెడ్డి, హయత్ నగర్ కోర్టు అడ్వకేట్ బార్ ప్రెసిడెంట్ మోదం ప్రభాకర్, జనరల్ సెక్రటరీ బండి నరేష్, రామ్మోహన్, కోర్టు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనరసింహారెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ జానకి రాములు, మేఘ, లక్ష్మీప్రభ, తబిత, శాంతి, నవ్య భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రికి ఆధునిక వైద్య పరికరాలు

### - ఈఎన్‌టీ హాస్పిటల్‌కు ఇండియన్ ఆయిల్ సహాయం - రూ.50 లక్షల విలువైన పరికరాలు అందజేత




హైదరాబాద్, మేజర్ న్యూస్: హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కోటిలో ఉన్న ప్రభుత్వ ఈఎన్‌టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు రూ.50 లక్షల విలువైన ఆధునిక వైద్య పరికరాలను అందజేసింది. వీటిని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రాష్ట్ర హెడ్ పియూష్ మిట్టల్ అధికారికంగా ప్రారంభించారు. ఈ పరికరాలతో చిన్నారుల కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు అవసరమైన ఆధునిక నిర్ధారణ, చికిత్స సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు లారింజియల్ (గొంతు) క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు కూడా ప్రయోజనం కలగనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ రంగ సంస్థల మధ్య ఉన్న భాగస్వామ్యం ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఈఎన్‌టీ కోటి సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ పుట్టుకతో వినికిడి లోపం ఉన్న శిశువుల కేసులు పెరుగుతున్నాయన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి లభించిన ఈ ఆధునిక పరికరాలు పేద రోగులకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉన్నత స్థాయి కోక్లియర్ చికిత్సలను అందించగల మా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. కోటిలో ఉన్న ఈఎన్‌టీ హాస్పిటల్‌లో వారానికి 4 నుంచి 5, నెలకు 20 నుంచి 25 కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు ఆరోగ్య శ్రీ అవుతుంది. సాధారణంగా ప్రైవేట్ హాస్పిటల్‌లో దీనికి రూ.15 నుంచి 20 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఈ హాస్పిటల్‌కు అందించిన ఆధునిక వైద్య పరికరాలు ఇవే.. 'బ్రెయిన్ స్టెమ్ ఎవోక్డ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ' ఇది పిల్లలలో వినికిడి లోపాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. పుట్టుకతో చెవిటితనాన్ని ముందుగా గుర్తిస్తుంది. కోక్లియర్ ఇంప్లాంట్‌కు అర్హత ఉన్న వారిని సకాలంలో గుర్తించడంలో సహాయపడుతుంది. 'లెకా ఎం320 మైక్రోస్కోప్' ఇది కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు, సూక్ష్మ చెవి శస్త్రచికిత్సలు, కణితుల చికిత్స కోసం ఉపయోగించే అధునాతన శస్త్రచికిత్స మైక్రోస్కోప్. 'ఫ్లెక్సిబుల్ నాసోఫారింజో లారింజోస్కోప్' ఇది లారింక్స్, హైపోఫారింక్స్ భాగాల్లో గడ్డలు, వ్యాధులను గుర్తించేందుకు ఉపయోగించే పరికరం. మత్తు అవసరం లేకుండా ముందస్తుగా క్యాన్సర్ లక్షణాలను గుర్తించడంలో సహాయపడుతుంది.

# నవంబర్ 25 నుంచి హైటెక్స్‌లో పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్

### - ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: దక్షిణాసియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్ ను నవంబర్ 25 నుంచి మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ...వికసిత్ భారత్ దిశగా, స్థిరమైన పౌల్ట్రీ భవిష్యత్తుకు దారితీస్తూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ను "వన్ నేషన్ వన్ ఎక్స్పో" అనే దూరదృష్టి ఉన్న థీమ్ కింద నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 25న నోవోటెల్ లో నాలెడ్జ్ డే తో ఈ ఈవెంట్ ప్రారంభమవుతుందని అన్నారు. ఇందులో 1,500కి పైగా ప్రతినిధులు, 7కి పైగా అంతర్జాతీయ నిపుణులు సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉంది అని అన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10% వృద్ధి చెందుతుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీ ణాభివృద్ధి, ఉద్యో గావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని అన్నారు. వికసిత్ భారత్ దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శిం చాలనే సంక ల్పంతో ఐపీఇఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 50,000కుపైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు.

## జ్యువెల్లర్స్ షాప్‌లో చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సైఫాబాద్,సి.సి.ఎస్. పోలీసులు

### నిందితులనుంచి రూ.1.5కోట్ల బంగారు అభరణాల స్వాధీనం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బషీర్‌బాగ్‌లోని విజయ్ శంకర్‌లాల్ జ్వేల్లర్స్ దుకాణాలో చోరీకి పాల్పడి ఏకంగా కోటిన్నర రూపాయల విలువగల బంగారు అభరణాలు,డైమండ్‌లను స్వాధీనం చేసుకుని,ఇద్దరు నిందితులను గురువారం అరెస్టు చేసి,రిమాండ్‌కు పంపినన్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పవల్లీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... ముంబాయిలోని గైవాడి గిర్‌గాన్ ప్రాంతానికి చెందిన చందవా రోనక్(24) శరణ్య డైమండ్స్‌లో మార్కెటింగ్ ఏగ్జిక్యూటీవ్‌గా పనిచేస్తున్నాడు. ముంబాయి డోంగ్రీలోని ఫాతీమాబాయి మంజీల్‌కు చెందిన మహ్ద హస్‌నైన్ హబియా (22)లు స్నేహితులు. వీరిద్దరు ఐ.పి.ఎల్.బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి అప్పుల్లో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలనుంచి బయటపడేందుకుగాను,వీరిద్దరు ఓ ప్రణాళికను రచించారు. ఈనెల 5వ తేదిన మధ్యాహ్నం బషీర్‌బాగ్‌లోని విజయ్ శంకర్‌లాల్ జ్వేలర్స్ బంగారు అభరణాల దుకాణంనుంచి డైమండ్స్,బంగారు అభరణాలను తస్కరించి, పరారయ్యారు. దుకాణం యాజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైఫాబాద్, సి,సి.ఎస్. పోలీసులు రంగంలోకి దిగి, నిందితులకోసం సి.సి.కెమెరాల ఆధారంగా చోరికి పాల్పడిన ఇద్దరు నిందితులు నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంగా అనుమానస్పదంగా తిరుగుతుండగా, తమ పోలీసులు చాకచక్యంగా వ్యవహారించి, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి కోటిన్నర రూపాయల విలువగల బంగారు అభరణాలు,డైమండ్‌లను స్వాధీనం చేసుకుని,ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. శిల్పవల్లీ తెలిపారు. ఈ కేసును జోన్ అదనపు డి.సి.పి. బి. ఆనంద్,సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. ఆర్. సంజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ కె. రాఘువేందర్,డి.ఐ. ఎన్. రాజేందర్,సి.సి.ఎస్. క్రైమ్ టీమ్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Vth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.No. 3745 of 2025

Between:
Kanumuri Virendranath & another ...Plaintiffs
And
The Tahsildar/M.R.O Ameerpet and another ...Defendants
To
All Concerned.

Take notice that the above-named plaintiffs have instituted the above suit against you for Declaration to declare the Plaintiffs as only surviving legal heirs of Late Smt. Kanumuri Sarala Devi who died intestate on 27-03-2024. Whom so ever having any objections or interest over the above said suit therefore you are hereby summoned and directed to appear before this Hon'ble court in person or through counsel on 13-10-2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

/ / By order of the Court/ /
S.R.SANJEEV KUMAR
K. PAVAN KUMAR
BADRA NANAVATH
ADVOCATES.
Off: Flat No.104, 1st floor, Brundavan, Prashanth Nagar, Beside Bharath Petrol Pump Lane, Moosarambagh, Hyderabad-50036
Cell. 9848086188.

## ఉపగ్రహ చిత్రాల లభ్యత పెంచడమే లక్ష్యంగా.. ఎస్రీ ఇండియా, ధ్రువా స్పేస్ భాగస్వామ్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ఉపగ్రహ చిత్రాల లభ్యత, వినియోగం పెంచడమే లక్ష్యంగా భారతదేశంలో అగ్రగామి జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ల ప్రొవైడర్ ఎస్రీ ఇండియా, హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న స్పేస్‌టెక్ సంస్థ ధ్రువా స్పేస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ధ్రువా స్పేస్ తన అస్త్రావ్య కమర్షియల్ శాటిలైట్ ఇమేజరీ సర్వీస్ సామర్థ్యాలను మరింత విస్తరించనుంది. ఇందుకోసం ఎస్రీ ఇండియా అధునాతన ఏఆర్సీ జీఐఎస్ టెక్నాలజీని వినియోగించనుంది. 200 పైగా శాటిలైట్ల కాన్స్టెలేషన్ నెట్‌వర్క్ (ఆప్టికల్, ఎస్ఏఆర్, ఆఎఫ్, హైపర్‌స్పెక్ట్రల్ సెన్సార్లు) నుంచి సమీకరించిన డేటాను ఏకీకృత ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చేయనుంది. ఈ సందర్భంగా ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజేంద్ర కుమార్ మాట్లాడుతూ ధ్రువా స్పేస్‌తో ఈ భాగస్వామ్యం ఉపగ్రహ చిత్రాల సామర్థ్యాలను భారతదేశంలోని జీఐఎస్ యూజర్లకు మరింత చేరువ చేస్తుందన్నారు. అనేక రకాల సెన్సింగ్ సామర్థ్యాలను ఒకే సర్వీస్‌లో ఏకం చేయడం మా లక్ష్యమన్నారు. జీఐఎస్ రంగంలో అగ్రగామి ఎస్రీ ఇండియాతో భాగస్వామ్యం ద్వారా ఈ సామర్థ్యాలను ఇప్పటికే లక్షలాది మంది ఉపయోగిస్తున్న ప్లాట్‌ఫామ్ వరకు విస్తరించగలుగుతున్నామని పేర్కొన్నారు.ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజేంద్ర కుమార్ మాట్లాడుతూ ధ్రువా స్పేస్‌తో ఈ భాగస్వామ్యం ఉపగ్రహ చిత్రాల సామర్థ్యాలను భారతదేశంలోని జీఐఎస్ యూజర్లకు మరింత చేరువ చేస్తుందన్నారు. ఇది భారతదేశ జియోస్పేషియల్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడం, స్పేస్‌టెక్ రంగంలో స్వదేశీ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. మా ఏఆర్సీ జీఐఎస్ టెక్నాలజీ బలం, ధ్రువా స్పేస్ సామర్థ్యాలతో వివిధ పరిశ్రమల నిర్ణయాధికారులను, అధిక నాణ్యత కలిగిన జియోస్పేషియల్ ఇన్‌సైట్స్‌తో శక్తివంతం చేయడమే మా లక్ష్యమన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొ రేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆర్ కె నగర్ లో ఇంకుడు గుంతలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భారీ వర్షాల కారణంగా రోడ్లపైన, మురికి కాలువలలోకి వరద నీరు చేరి వృధాగా పోతుందని, ఆ నీరు ఇంకుడు గుంతలలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. అదే విధంగా సఫిల్ గూడ మినీట్యాంక్ బండ్ లో నిమజ్జ నం కోసం నింపిన నీరు, మోటార్ల ద్వారా బయటకు తీసి, బేబీ పాండ్ శుభ్రం చేసి, బతుకమ్మ పండుగకు సిద్ధం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, నందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ కు స్థానిక కార్పొరేటర్ ను పిలవరా...? : శ్రవణ్ మల్కాజిగిరి డివిజన్ లో ఉన్న ఏరియా ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి హాస్పిటల్ సొసైటీ సమావేశం నిర్వహించాలని గతంలోనే స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, ఆసుపత్రి సూపరిం టెండ్ ను కలిసి కోరారు. ఇదిలా ఉండగా గురువారం హాస్పిటల్ లో సమావేశం నిర్వహించి, స్థానిక



కార్పొరేటర్ ను పిలువక పోవడన్ని ఆయన తప్పుపట్టారు. సమస్యలు ప్రస్తావనకు రాకుండా చేసేందుకు ఈ విధంగా చేయడం సరికాదని కార్పొరేటర్ అన్నారు. స్థానిక కార్పొరేటర్ ను హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ లో భాగస్వాములని చేయాలని ఆయన సూచించారు.

## యుపిఎస్‌సి కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలి–డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్ష, నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వెన్యూ సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్స్, లోకల్ ఇన్స్‌పెక్టింగ్ అధికారులు,లైన్ డిపార్టుమెంట్ అధికారులతో ఈనెల 14వ తేదిన జరుగనున్న పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు ఏలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించాలని,ఈపరీక్షలకు జిల్లాలో 19 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,మొత్తం 7,688 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుఅవుతున్నట్లు ఆయన చెప్పారు.ఈనెల 14వ తేదిన కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షను మూడు సెక్షన్లలో ఉదయం 9.00 గంటలనుంచి 11.00 గంటలవరకు,మధ్యాహ్నం 12.30 గంటలనుంచి 2.30 గంటలవరకు, సాయంత్రం 4.00 గంటలనుంచి 6.00 గంటలవరకు పరీక్షలు ఉంటాయన్నారు. అదే రోజు నేషనల్ డిఫెన్స్ అకాడమీ,నేవల్ అకాడమీ పరీక్షను రెండు సెషన్లలో ఉదయం 10.00 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు మధ్యాహ్నం 2.00 గంటలనుంచి సాయంత్రం 4.30 గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా అన్ని కేంద్రాల్లో ముందస్తు మౌళిక వసతుల చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాలకు 30 నిమిషాలముకు ముందుగానే అభ్యర్థులు చేసుకోవాలని, తదుపరి అనుమతించరని ఆయన తెలిపారు.అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో కల్సి పనిచేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించుటకు కృషి చేయాలని,పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డి.సి.పి. ఏ. రాములు,ఏ.సి.పి. కె. కిషన్‌రావు, వెన్యూ సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లు,లోకల్ ఇన్స్‌పెక్టింగ్ అధికారులు, లైన్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సస్టైనబుల్ ఫుడ్ టెక్నాలజీలలో ఆవిష్కరణలకు హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి మద్దతు ఇస్తున్న సైటివా



హైదరాబాద్, మేజర్ న్యూస్‌బీ జీవశాస్త్ర రంగంలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి మరియు దానహర్ సంస్థలో భాగమైన సైటివా, హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రత్యామ్నాయ ప్రోటీన్ పరిశోధనా కేంద్రం స్థాపనకు ప్రత్యేక గ్రాంట్‌ను అందించింది. ఈ కేంద్రం విశ్వవిద్యాలయ బయో-ఇంక్యూబేటర్ ఆస్పైర్ బయో నెస్ట్ ని భాగంగా ఉంది. ఇది సస్టైనబుల్ ప్రత్యామ్నాయ ప్రోటీన్ పరిశోధనలో ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి రూపకల్పన చేయబడింది. సైటివా యొక్క విలువైన మద్దతుతో కొత్త ప్రత్యామ్నాయ ప్రోటీన్ పరిశోధనా కేంద్రం మా ఆలోచనను వాస్తవం చేస్తోంది. ఇది భారతదేశ బయోఎకానమీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిఘటనాత్మకమైన విస్తరించగల పరిష్కారాలను నిర్మించేందుకు స్టార్టప్‌లు పరిశోధకులను శక్తివంతం చేస్తుంది" అని ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. అనిల్ కొండ్రెడ్డి, సి ఈ ఓ , ఆస్పైర్-బయో నెస్ట్ తెలిపారు. ఈ పరిశోధనా కేంద్రం సరైన వాతావరణం, వనరులు, సహకారాలను అందించి, ప్రజలకూ భూమికి ప్రయోజనకరమైన పరిష్కారాలను రూపొందించడంలో సహాయపడుతుంది" అని మనోజ్ కుమార్ ఆర్. పనిక్కర్, సైటివా సౌత్ ఆసియా జనరల్ మేనేజర్ అన్నారు. భారతదేశ బయోఎకానమీ ఇటీవల పదహారుసార్లు పెరిగింది 2014లో యూఎస్డీ 10 బిలియన్ల నుండి 2024లో యుఎస్డీ 165.7 బిలియన్లకు చేరి, దేశ %+ఙా% లో 4% కంటే ఎక్కువ వాటా కలిగి ఉంది. 2030 నాటికి యుఎస్డీ 300 బిలియన్ల విలువైన బయోఎకానమీ సాధించాలనే లక్ష్యంతో, ఇలాంటి పెట్టుబడులు ఆవిష్కరణలకు దారితీసి భారతదేశాన్ని సస్టైనబుల్ బయోటెక్నాలజీ రంగంలో నాయకుడిగా నిలబెడతాయి.

## హామీ మేరకు వివోఏల వేతనాలు పెంచాలి

**అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కేతావత్ శరత్ కుమార్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వివోఏల వేతనాలు రూ .5 వేల నుండి 20 వేలకు పెంచాలని, జీవో నంబర్ 58 రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ కమిటీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కేతావత్ శరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. అర్హులైన వివోఏలను గుర్తించి పదోన్నతులు కల్పించాలని కోరారు. వేతనాలను వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. వివోఏలనుసెర్ప్ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ రూపొందించాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈనెల 25 లోపు సానుకూలంగా స్పందించాలని కోరారు. లేనిపక్షంలో సెర్ప్ సీఈవో కార్యాలయాన్నిముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు పవన్ కుమార్, చంద్రశేఖర్, తజావుద్దీన్ మమత, శ్యాంరావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## హైపై ఎగ్జిబిషన్ కర్టెన్ రైజర్ గ్రాండ్ ఈవెంట్



సోమాజిగూడ / మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో సెప్టెంబర్ 19, 20, 21 తేదీలలో హైటెక్ సిటీ, హెచ్ ఐ సి సి నోవోటెల్‌లో జరగనున్న హైలైఫ్ ఎగ్జిబిషన్ %-% లైఫ్‌స్టైల్ ఫెస్టివ్ స్పెషల్ కర్టెన్ రైజర్ గ్రాండ్ ఈవెంట్ గురువారం బంజారాహిల్స్ రోడ్ నం.10లోని మార్ఫ్ మీడియా సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా నటి శ్రావంతి చోకారపు, నటి ప్రీతి సుందర్, ఫ్యాషన్ లవర్స్, మోడల్స్ పాల్గొని ఈవెంట్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చారు. 350కిపైగా డిజైనర్లు పాల్గొననున్న ఈ ఎగ్జిబిషన్‌లో ఫెస్టివల్ కలెక్షన్, డిజైనర్ ఫ్యాషన్ వేర్, బ్రైడల్ వేర్, జ్యువెలరీ, యాక్సెసరీస్ తదితర ప్రత్యేక ఆకర్షణలు ఉండనున్నాయనీ నిర్వాహకులు తెలిపారు.

## 13న ఎంబి చర్చిలో 'యూత్ మేళా'

**స్పెక్ గ్రూప్ సీఈఓ డాక్టర్ ఎస్.అబ్రహం**



హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్ :యువతను సన్మార్గంలో నడిపించడమే లక్ష్యంగా ఈనెల 13న స్పెక్ గ్రూప్ ఆధ్వర్యంలో వివిధ వ్యాపార, సామాజిక, మ్యాట్రిమోని సంస్థలతో ముషీరాబాద్ ఎం.బి చర్చిలో 'యూత్ మేళా'ను నిర్వహిస్తున్నట్లు స్పెక్ గ్రూప్ సీఈఓ డాక్టర్ ఎస్.అబ్రహం తెలిపారు. గురువారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూత్ మేళాకు సంబంధించిన బ్రోచర్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మేళాలో 50 కంపెనీలు, 50 బిజినెస్ అసోసియేట్ లతో పాటు 13 మంది మ్యాట్రిమోని కన్సల్టెంట్ లు హాజరవుతారని చెప్పారు. ఈ యూత్ మేళాకు విద్యాసంస్థలు, సేవా సంస్థలు, యువతీ యువకులు, తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో రాజేంద్ర కుమార్, ఫిలిక్స్, రోనక్ జైన్, విజయ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సర్వేతో అన్నపూర్ణ సొసైటీ భూ లెక్కలు తేల్చాలి

## -విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ డిమాండ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అధికారులు డిజిటల్ సర్వే చేయించి అన్నపూర్ణ సొసైటీ సొసైటీ భూమి లెక్కలను ప్రజలకు తెలియజేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ , బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ, లే అవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉండా ల్సిన అన్నపూర్ణ సొసైటీ, 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సభ్యులు సమాధానం చెప్పాలని కోరారు. కొంత మంది కావాలని తప్పు డు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్ల ను రోడ్లుగా చూపిస్తూ అమా యకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత 5 సంవత్స రాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పు డు ప్రచారం చేస్తున్నాయన్నారు. నీతి, నిజాయితీ ఉంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆమె సవాల్ విసిరారు. అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంత మంది నాయకుల మద్దతు ఉండడం శోచనీయ మన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్ మాట్లాడుతూ...అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా, నిజాలు వెలుగులోకి రావాల న్నారు. దీనికి సంబంధిత అధికారులు స్పందించి, కలెక్టర్, ఎమ్మెల్యే అందరితో కలిసి వెళ్లి, అన్నపూర్ణ సొసైటీ భూమి వివరాలను డిజిటల్ సర్వే చేయించాల్సి ఉంటుందన్నారు. సొసైటీని అప ఖ్యాతిపాలు చేస్తున్న వారి నిజస్వరూపం బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే భూమిపై వెస్లీ సొసైటీ ప్రిన్సిపల్ వజ్రకుమారి, గతంలో న్యాయం కోసం కోర్ట్ ను ఆశ్రయించారని, ప్రస్తుతం ఈ అంశంపై న్యాయస్థానంలో విచారణ జరుగుతుం డగా, ఈ భూమిలో అధికారులు రోడ్డు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. ఒక వేళ రోడ్డు వేయాలనుకుంటే వజ్రకుమారిని కూర్చోబెట్టి, ఆమెకు నష్టపరిహారం చెల్లించి రోడ్డు వేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో విజయ వినాయక దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, రామాంజనేయనగర్ కాలనీ అధ్యక్షుడు బొడిద రాజేష్, రెబ్బవాసు, దేవి తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ వితరణ ...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రతినెలా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి .చంద్రశేఖర్ సహకారంతో గురువారం చిక్కడపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు.ప్రతి సంవస్త్రము ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తున్నామని,పదవ తరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి నగదు పారితోషికం ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్య,చంద్రశేఖర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభవంతులైన వయోధిక పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కోసం మంత్రికి వినతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ప్రతిభావంతులైన రిటైర్డ్ వయోధిక పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ వయోధిక పాత్రికేయ సంఘం ప్రతినిధులు మంగళవారం రాష్ట్ర సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను కలిశారు.ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు లక్ష్మణరావు, రాజేశ్వరరావు, వేణుగోపాల్, %చీ%. శ్రీనివాస రెడ్డి, ఫాజిల్, ఉదయవర్లు, మల్లన్న, కేశవులులు మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు. ఇతర రాష్ట్రాల్లో వయోధిక పాత్రికేయులకు అందిస్తున్న పెన్షన్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు తెలంగాణలో కూడా అమలు చేయాలని వారు కోరారు.వారి విజ్ఞప్తిపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశంపై ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, కేబినెట్ సమావేశంలో చర్చించి వయోధిక పాత్రికేయులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## మున్సిపల్ సిబ్బందినీ సన్మానించిన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు




సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్. వై .ఎస్ గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నవ రాత్రుల కార్యక్రమంలో శ్రమించి పనిచేసిన మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి వారిని శాలువాలతో సత్కరించారు. అదనంగా వారికి చీరలు, ప్రసాదం మరియు రుద్రాక్షలను కమిటీ సభ్యులు అందజేశారు. వారందరి సహకారం వల్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయగలిగామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాక్సర్ అశోక్, మహేందర్ బాబు, నాగేష్, మహేష్ యాదవ్, వంశీకృష్ణ, రాహుల్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఇలాంటి సత్కారాలు వారినీ మరింత ప్రోత్సాహాన్నిస్తాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## గ్రూప్-1 పరీక్షను నిర్వహించడంలో విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి : ఎర్రబెల్లి సతీష్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రూప్-1 పరీక్షను నిర్వహించడంలో విఫలమైనందుకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీజీపీఎస్సీ చైర్మన్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు డిమాండ్ చేశారు.గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని బిఆర్ఎస్వి జేఎన్టీయూ యూనివర్సిటీ మెయిన్ గేటు వద్ద శాంతియుత నిరుద్యోగ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేస్తున్న సమయంలో బిఆర్ఎస్సి నాయకులను నిరుద్యోగులను అరెస్ట్ చేసి కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ కి తరలించారు.. ఈ విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి సతీష్ రావు బిఆర్ఎస్వి నాయకులకు సంఘీభావంగా నిలిచి పోలీస్ వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు ముందు జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి అని అన్నారు. గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించాలి కోరారు. గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్ వి, బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అబద్దాలు చెబుతూ కాంగ్రెస్ నేతలు కాలక్షేపం చేస్తున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారు. వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలి. విద్యార్థుల అక్రమ నిర్బంధాన్ని ఆపాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు బి ఆర్ ఎస్ వి నాయకులు యశ్వంత్ కుమార్, అఖిల్, కళ్యాణ్ , యమలవలస రాజు, గోలకొండ రాజు, విక్రమ్, శివ, శ్రావణ, దుర్గ అక్షయ, రమణ, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సమీకృతంలో చేర్చవద్దు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సొంత భవనంలో ఉన్న మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సమీకృతంలో చేర్చవద్దని మల్కాజిగిరి దస్తవేజు లేకరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి.లక్ష్మణ్, ప్రధాన కార్య దర్శి చేకొండ నరేష్ బాబులు కోరారు. ఇదే డిమాండ్ తో డాక్యుమెంట్ రైటర్లు, నోటరీ న్యాయవాదులు శు క్రవారం స్వచ్ఛంద నిరసన తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమికృత (బోడుప్పల్ - ఉప్పల్) కార్యాలయాల భవన నిర్మాణంలో కాప్రా, ఘట్కేసర్, నారపల్లి, ఉప్పల్, మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాల యాలను ఒకేచోట ఉండే విధంగా సకల సౌకర్యాలతో నిర్మాణం చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రితో పాటు కమిషనర్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ కు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశా రని తెలిపారు. అంతే కాకుండా, సమికృత నిర్మాణం వచ్చే ఏడాది జూన్ లోపు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారన్నారు. దీనికి నిరసనగా రేపు శుక్రవారం మల్కాజిగిరిలో దస్తవేజు లేకరులు, నోటరీ న్యాయవాదులు, జీరాక్స్, చాయ్ వాలా, స్టేషనరీ వాళ్ళందరూ స్వచ్ఛందంగా తమ తమ దుకాణాలను మూసివేసి నిరసన కార్యక్రమం చేపట్టాలని వారం పిలుపు నిచ్చారు.

# ప్రజల గొడవే కాళోజి కవిత్వం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :డాక్టర్ ఎలిపి రత్నప్రసాద్ ప్రభుత్వ సిటీ జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకుడు ఇటీవల తన కవితా ,సాహిత్యప్రతిభను వివిధ వేదికలపై ప్రదర్శిస్తున్నారు. నగరంలోని అన్ని వేదికలపై త్యాగరాయగానసభలో , తెలంగాణసారస్వత పరిషత్, తెలుగు విశ్వవిద్యాలయం, రవీంద్రభారతితో పాటు వివిధ విశ్వవిద్యాలయాలు, రాష్ట్రేతర విశ్వవిద్యాలయాల్లో సైతం జాతీయ సాహిత్యసదస్సుల్లో పాల్గొంటున్నారు. ప్రజాకవి కాళోజి 111వ జయంతి వేడకల్లో సైతం కవితాగానం విన్పించారు. కాళోజి మహామనిషోయ్-అంటూ చదివిన కవిత రసజ్ఞులను మెప్పించింది. కాళోజి ప్రజల కవిగా వెలిగాడని, ప్రజల గొడవను తన గొడవగా భావించి కవిత్వం రాసిన మహాకవి అని ఎలిపె రత్నప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల తరఫున పోరాటం చేసిన ప్రజావకీలుగా , బతుకంగా తెలంగాణగా జీవించిన మహనీయుడు కాళోజి అని ఆయన పేర్కొన్నారు. ప్రశంసపత్రం శాలువతో డా.నందిని చేతుల మీదుగా సత్కారం పొందడం ఈ కాళోజి జయంతుల సందర్భంలో అరుదైన గౌరవంగా తాను భావిస్తున్నానని డా.ఎలిపె రత్నప్రసాద్ ఆనందం వ్యక్తం చేసారు.

# వ్యవస్థాపకులుగా ఎదగండి, డాక్టర్ సోమేశ్వర్ ఉద్బోధ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మసీ విద్యార్థులు తమదైన ప్రభావాన్ని సృష్టించడానికి వ్యవస్థాపకతను ఒక మార్గంగా ఎంచుకోవాలని, తద్వారా ఉద్యోగార్థిగా కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే వారిగా ఎదగాలని బెల్ ఫార్మాస్యూటికల్స్ కాస్మెటిక్స్, ఓర్సిమెడ్ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కె.సోమేశ్వర్ ఆకాంక్షించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'ప్రయోగశాల నుంచి ప్రారంభం వరకు: ఫార్మాస్యూటికల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఒక కెరీర్ మార్గం' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. నేటి ఆరోగ్య సంరక్షణ రంగంలో ఫార్మాస్యూటికల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ యొక్క కీలక పాత్రను డాక్టర్ సోమేశ్వర్ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రయోగశాల పరిశోధనను వాస్తవ ప్రపంచ పరిష్కారాలుగా మార్చడానికి వ్యవస్థాపకత సైన్స్, ఆవిష్కరణ, వ్యాపారాన్ని ఎలా వారధి చేస్తుందో వివరించారు. ఆవిష్కరణ,నాయకత్వం, వ్యూహం, శాస్త్రీయ జ్ఞానం అనే ముఖ్యమైన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ,విద్యారంగం దాటి తమదైన ప్రభావాన్ని సృష్టించడానికి వ్యవస్థాపకతను ఒక మార్గంగా చూడమంటూ విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. ఆవిష్కరణ, ప్రీక్లినికల్ ధ్రువీకరణ, క్లినికల్ ట్రయల్స్, వాణిజ్యీకరణలను వివరిస్తూ, ప్రయోగశాల నుంచి ప్రారంభం వరకు గల సాంకేతిక ప్రయాణాన్ని డాక్టర్ సోమేశ్వర్ విశదీకరించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో సాంకేతిక బదిలీ కార్యాలయాలు, ఇంక్యుబేటర్లు, క్రాస్–ఫంక్షనల్ బృందాలు, కృత్రిమ మేధస్సు, క్లౌడ్ ఆధారిత ప్రయోగశాల నిర్వహణ వంటి డిజిటల్ సాధనాల ప్రాముఖ్యతను కూడా ఆయన విడమరచి చెప్పారు. ఫార్మా వ్యవస్థాపకుడికి అవసరమైన కీలక సామర్థ్యాలను డాక్టర్ సోమేశ్వర్ ప్రస్తావిస్తూ, శాస్త్రీయ చతురత,నియంత్రణ, వ్యాపార వ్యూహం ,నాయకత్వ స్థితిస్థాపకత వంటివి వాటిలో ఉన్నాయన్నారు. దీర్ఘ పరిశోధన–అభివృద్ధి కార్యకలాపాలు, నియంత్రణ సంక్లిష్టతలు, అధిక మూలధన అవసరాలు, మార్కెట్ పోటీ, నైతిక పరిగణనలు వంటి సవాళ్లను కూడా ఆయన ప్రస్తావించారు. వ్యవస్థాపకులుగా ఎదగదలచు కున్న వారికి అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం వంటి ఇంక్యుబేటర్లు, స్టార్టప్ ఇండియా, బీఏఆర్ఏసీ వంటి ప్రభుత్వ పథకాలు, అలాగే వెంచర్ క్యాపిటల్, ఏంజల్ ఇన్వెస్టర్లతో పాటు ఐఐటీలు, నైపర్ల సహకారాలను డాక్టర్ సోమేశ్వర్ వివరించారు. 'సైన్స్, వ్యాపారం మధ్య మీరు ఎంచుకోవాల్సిన అవసరం లేదు. వ్యవస్థాపకత అనేది వాస్తవ ప్రపంచ ప్రభావానికి ఒక వాహనం. ప్రయోగశాల నుంచి పడక వరకు మీరు ఉత్ప్రేరకంగా ఉండవచ్చు' అంటూ తన ఆలోచనలను పంచుకున్నారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు.

## ది చెన్నై సిల్క్స్ ,శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ది చెన్నై సిల్క్స్ ,శ్రీ కుమారన్ గోల్డ్ అండ్ డైమాండ్స్ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన ఆఫర్స్ ను అందజేస్తున్నట్లు స్టోర్ మేనేజర్ నాగేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షో రూమ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15వ తేదీన స్టోర్ కు సంబంధించి తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తమ దగ్గర ఉన్న కలెక్షన్స్ లో సారీస్, లేడీస్ వేర్, చిల్డ్రన్స్, మెన్స్ వేరితోపాటు వివిధ రకాల వాటిలో బై వన్ గెట్ వన్, కాంబో ఆఫర్స్, డిస్కౌంట్ లను వినియోగదారులకు అందజేస్తున్నట్లు వారు వెల్లడించారు. దసరా దీపావళిని సైతం పురస్కరించుకొని ఫెస్టివల్ కలెక్షన్లు కూడా అందుబాటులోకి తెచ్చామని వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ ఆఫర్లు కూకట్ పల్లి వై జంక్షన్ లోని ది చెన్నై సిల్క్స్ షోరూం తో పాటు మెహదీపట్నం లో ఉన్నటువంటి స్టోర్ లో కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. వినియోగదారులందరూ స్టోర్ ను సందర్శించి అద్భుతమైన కలెక్షన్లను



కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు.. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్ నాగేందర్, ఏజీఎం రవికాంత్ పిఆర్ఓ యోగానంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మర్కజి మిలాద్ జూలూస్ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పురానీహవేలిలోగల సౌత్ జోన్ కార్యాలయంలో డి.సి.పి. స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ప్రత్యేకంగా మర్కజి మిలాద్ జులూస్ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు,కార్యదర్శి, జాయింట్ సెక్రెటరి,సభ్యులు ప్రత్యేకంగా ఆదివారం నిర్వహించే మిలాద్ ఉన్ నబీ ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ,సాఫీగా, ఊరేగింపును నిర్వహించేవిధంగా అన్ని సంస్థల నిర్వాహకులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని డి.సి.పి.కి కమిటీ ప్రతినిధులు వివరించారు. ఊరేగింపులో డి.జె.లను ఉపయోగించకుండా పూర్తి చర్యలు తీసుకుంటున్నామని,నిర్వాహకులకుకూడ తగిన విజ్ఞప్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఆదివారం చార్మినార్‌లోని మక్కా మజీద్‌లో జోహర్ ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. ఊరేగింపులో ప్రత్యేకంగా వాలంటీర్లను రంగంలోకి దింపి,ఊరేగింపును పర్యవేక్షిస్తారని,ప్రత్యేకంగా వీరికి క్యాప్,టీ –షర్టులనుకూడా పంపిణీ చేయడం జరిగిందని,ఊరేగింపు మార్గంలో ఒకవైపు రోడ్డు ఖాళీగా ఉండి, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా డి.సి.పి.కి తగిన హామీ ఇచ్చారు.

# నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన దేశ్రీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ అయిన దేశ్రీ (గతంలో డి.ఇ. షా రెన్యూ వబుల్ ఇన్వెస్ట్‌మెంట్స్) ఈరోజు హైదరాబాద్‌లోని నెక్సిటీలో తన కొత్త సామర్థ్య కేంద్రాన్ని ప్రారంభించింది. భారత దేశం లోని అత్యంత నైపుణ్య ప్రతిభావంతుల నుండి ప్రయోజనం పొందుతూ తన ప్రపంచ కార్యకలా పాలకు కీలకమైన కేంద్రంగా హైదరా బాద్ పట్ల నిబద్ధతను ఈ కొత్త కార్యాలయం ప్రతిబింబి స్తుంది. 2014లో హైదరాబాద్‌లో తొలిసారిగా కార్యకలాపాలను స్థాపించినప్పటి నుండి, అకౌంటింగ్,ఇంజనీరింగ్, ఫైనాన్స్,లీగల్, పెర్ఫార్మెన్స్ అనలిటిక్స్‌తో సహా వివిధ రంగాలలో సంస్థ ప్రపంచ వ్యాపారానికి మద్దతు ఇచ్చే సామర్థ్యాలను స్థిరంగా అభివృద్ధి చేసింది. విస్తరించింది. ఇండియా కంపెనీ కార్యకలాపా




లలో కీలక పాత్ర పోషిస్తోంది. కొత్త కార్యాలయం సంస్థ పెరుగుతున్న సిబ్బందికి ప్రపంచ స్థాయి వాతావరణాన్ని అందిస్తుంది. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేవిడ్ జ్విల్లింగర్ మాట్లాడుతూ, "హైదరాబాద్ దేశ్రీ కి వ్యూహాత్మక కేంద్రంగా మారిం ది.అగ్రశ్రేణి ప్రతిభ, ఆధునిక మౌలిక సదుపాయాలను అందిస్తోంది. నెక్సిటీలో మా కొత్త కార్యాలయం ప్రారంభంతో, భారతదేశంలో మా ఉనికిని బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలతో భాగస్వామ్యాల ద్వారా హైదరాబాద్ గొప్ప,.విభిన్న ప్రతిభా వంతుల సమూహం పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటించడానికి మేం సంతోషిస్తున్నాం అన్నారు.

## యువ శస్త్రవైద్యుడి గౌరవప్రదమైన ఘనత!

**బ్రిటన్‌లో ఏకైక బహుళ వైద్య కళాశాల నుండి గౌరవ ఎఫ్ఆర్ సిఎస్ పొందిన తొలి దక్షిణాసియా యువ శస్త్రవైద్యుడు**



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: కిమ్స్ ఉషాలక్ష్మి బ్రెస్ట్ డిసీజెస్ సెంటర్ స్థాపక డైరెక్టర్ డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. బ్రిటన్‌లోని గ్లాస్గో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ ఆయనకు గౌరవప్రదమైన ఎఫ్ ఆర్ సి ఎస్ (గ్లాస్గో) ను ప్రదానం చేశారు. ఈ గౌరవం పొందిన దక్షిణాసియాలోని అతి పిన్న వయస్కుడైన శస్త్రవైద్యుడిగా ఆయన చరిత్రలో నిలిచారు. ఇది మాత్రమే కాకుండా డాక్టర్ రఘురామ్ 1997లో ఇదే కాలేజ్ నుంచి ఎఫ్ఆర్ సిఎస్ (గ్లాస్గో) పరీక్ష ద్వారా అర్హత పొందారు. ఇప్పుడు అదే కాలేజ్ నుంచి గౌరవ ఫెలోషిప్ పొందిన ప్రపంచంలో ఏకైక శస్త్రవైద్యుడు అయారు. ఈ అత్యున్నత గౌరవం 425 ఏళ్ల పురాతనమైన గ్లాస్గో రాయల్ కాలేజ్ తరపున, 2025 సెప్టెంబర్ 10న, గ్లాస్గోలోని చారిత్రాత్మక కాలేజ్ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, కాలేజ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ హానీ ఎటీబా గారు డాక్టర్ రఘురామ్ పిల్లరిశెట్టికి అధికారికంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం, గౌరవ ఫెలోషిప్ అందుకున్న వేళను పురస్కరించుకుని ఓ ప్రాముఖ్యత గల విందు కూడా నిర్వహించారు. అతిథులను ఉద్దేశించి మాట్లాడిన సందర్భంలో, గ్లాస్గో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ అండ్ సర్జన్స్ అధ్యక్షుడు ప్రొఫెసర్ హానీ ఎటీబా మాట్లాడుతూ "డాక్టర్ పిల్లరిశెట్టికి మా కాలేజ్ తరపున అత్యున్నత గౌరవమైన హానరరీ ఫెలోషిప్ అందించడంలో నాకు ఎంతో ఆనందంగా ఉంది. గత రెండు దశాబ్దాలుగా, ఆయన తన సమస్త జీవనాన్ని రొమ్ము క్యాన్సర్‌తో పోరాటంలో ప్రజలకు ఆశనిస్తూ, సేవలో నిమగ్నమయ్యారు. బ్రిటన్, భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా శస్త్రవైద్యుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర అసాధారణం. శస్త్రచికిత్సలో నాణ్యతా ప్రమాణాలు, ప్రజారోగ్యం అభివృద్ధి పరంగా మేము తీసుకుంటున్న మిషన్‌లో ఆయన ఓ ముఖ్య భాగస్వామిగా మారారు. మా కాలేజ్ కుటుంబంలో ఆయనను ఆహ్వానించడంపై మాకు ఎంతో గర్వంగా ఉంది. భారత్ బ్రిటన్ ల మధ్య సంబంధాలను మరింత బలపరిచే దిశగా ఈ కలయిక పనిచేస్తుందని మా విశ్వాసమని పేర్కొన్నారు."

## 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేసుల్లో రాజీలే రాజమార్గమని, ఈనెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో పాల్గొని కేసులను పరిష్కరించుకోవాలని సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ కె నరసింహ అన్నారు. ఈ మేరకు గురువారం స్టేషన్లో మాట్లాడుతూ.. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమయాన్ని ఆదా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంతాలకు పోయి కక్షిదారులు మానసిక ప్రశాంతతను కోల్పోవద్దనీ చెప్పారు. నాంపల్లి కోర్టులో జరిగే లోక్ అదాలత్ ను ఉపయోగించుకుంటే లాయర్ల భారం సైతం ఉండదని సూచించారు. ఈ సదావకాశంతో ఆందోళనలేని భవిష్యత్ ను అందంగా నిర్మించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. నేటి నుంచే కక్షిదారుల వినతులను కోర్టులో స్వీకరించనున్నట్లు వెల్లడించారు.

## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**జెడ్సీ రవికుమార్ కు, కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ వినతి**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని అనేక కాలనీలలో రోడ్లు అధ్వాన్నంగా మారారని, నూతనంగా రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కార్పొరే టర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆమె, జీహె చ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికు మార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల లో రోడ్లు అధ్వాన్నంగా మారాయని, ప్రధా నంగా రాక్ చర్చి కాలనీ రోడ్డు, జేబీఆర్ స్కూల్ రోడ్డు, షఫీ నగర్,హనుమాన్ టెంపుల్ రోడ్, శివానందనగర్ కాలనీ అంతర్గత రోడ్లు, సంతోషిమానగర్ రోడ్ నెంబర్ 7, డి మార్ట్ ఆపోజిట్ రోడ్, ఎంజె కాలనీ రోడ్డు, పిబి సూర్యానగర్ కాలనీ అంతర్గత రోడ్లు,సుధా నగర్ అంతర్గత రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

# ట్యాంక్ బండ్‌పై భారీ ‘రెడ్ ఫ్లాగ్ మార్చ్’!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఏ చరిత్ర లేని బిజెపి అందరి చరిత్రను తనదంటూ ఆపాదించుకుని దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ట్యాంక్ బండ్ ఉన్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సారథుల్లో ఒకరైన మఖ్దూం మోహియుద్దీన్ విగ్రహానికి సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్ పూలమాలలు వేసి వారోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మఖ్దూం మోహియుద్దీన్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రెడ్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది. సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దాస్యశృంఖలాలను బద్దలు కొట్టేందుకు మట్టి మనుషులు బంధూకులు పట్టి సాగించిన సాయుధ సమరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బిజెపి మతం రంగు పులుముతూ చరిత్ర వక్రీకరిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నాటికి అసలు ఉనికే లేని బిజెపి విమోచన దినోత్సవం పేరుతో సెప్టెంబర్17న ఉత్సవాలను నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. నాడు జరిగిన వర్గ పోరాటాన్ని నేడు రెండు మతాల మధ్య ఉద్యమంగా బిజెపి చిత్రీకరించి రాజకీయ లబ్ది పొందేందుకు యత్నిస్తోందని విమర్శించారు. కమ్యూనిస్టుల చరిత్ర చెరిపితే చెరిగిపోయేది కాదని, అమరుల త్యాగాలకు ఎవరూ వెల కట్టలేరని ఆయన స్పష్టం చేశారు. అజీజ్ పాషా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధులైన రైతులు నిజాం రజాకార్లను తరిమి తరిమి కొడితే తన పరాభావం తప్పదన్న భయంతో నిజాం అప్పటి కేంద్ర ప్రభుత్వంతో చేసుకున్న చీకటి ఒప్పందంలో భాగంగానే నాడు ‘ఆపరేషన్ పోలో’ జరిగిందన్నారు. హైదరాబాద్ రాష్ట్రం కమ్యూనిస్టు వశం కానుందని ఆనాడే అమెరికా గ్రహించి భారత ప్రభుత్వానికి లేఖ రాసిందని, అందులో భాగంగా ప్రజలను హింసించి రజాకార్లను కాకుండా కమ్యూనిస్టు యోధులను నాడు కేంద్ర బలగాలు మట్టు పెట్టాయన్నారు. ఎంతో చరిత్ర గల పోరాటాన్ని ఎవరు వక్రీకరించినా చరిత్ర ఎప్పుడూ చరిత్రగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఛాయాదేవి, సిపిఐ రాష్ట్ర నాయకులు బి.వెంకటేశం, పి.ప్రేమ్ పావని, ఎం.నర్సింహ్మా, ఎం.ధర్మేంద్ర, ఎం.అనిల్ కుమార్, కమతం యాదగిరి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా, లక్ష్మీనారాయణతో పాటు సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ట్యాంక్ బండ్ ఎర్ర కవాత్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో ఎర్ర సైనికులు ట్యాంక్ కదం తొక్కారు. మఖ్దూం మోహియుద్దీన్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ‘రెడ్ ఫ్లాగ్ మార్చ్’తో అరుణ పతకాలు రెపరెపలాడాయి. ప్రజానాట్య మండలి కళాకారుల ఆట పాటల మధ్య రెడ్ షర్ట్ వాలంటీర్లు అరుణ పతాకాలతో ముందుకు సాగారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజానాట్యమండలి కళాకారులు ఆలాపించిన గేయాలు, మరో వైపు ఎర్ర జెండా కవాత్ ట్యాంక్ ప్రయాణికులను, ప్రజలను ఆకట్టుకున్నాయి.

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయాలి

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 11: విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాలని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ విద్యార్థులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాబోధనలు అందించి వారి ఉన్నతమైన భవిష్యత్ కు బాటలు వేయాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు అవార్డులను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో డి.ఎస్.పి యోగేశ్వరరావు , అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్, ,నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్, కోశాధికారి రఘు, అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ కట్ట సునీల్ మహమ్మద్ అలీ ఖాన్, కే రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి గంజి కేదార్ కృషి

### -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులోని సుందర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కల్చరల్ హాల్లో గంజి కేదార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించారు.గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.కేదార్ చిత్రపటానికి పూలను సమర్పించి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కేదార్ ఎంతో కృషి చేశారన్నారు.ఆయన లేని లోటు కార్మిక లోకానికి ఉంటుందన్నారు.కేదార్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,నాయకులు ప్రవీణ్ రెడ్డి, సురేశ్ గౌడ్,ఖలీల్,కొలను భూపాల్ రెడ్డి,జమీర్,పురుషోత్తం తదితరులున్నారు.

## సరూర్‌నగర్ సరస్సులో పారిశుద్ధ్యం నీటి నాణ్యతను మెరుగుపరచాలి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :సరూర్‌నగర్ సరస్సులో పారిశుద్ధ్యం, నీటి నాణ్యతను మెరుగుపరచాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.సరూర్‌నగర్ సరస్సును గురువారం ఉదయం జిహెచ్ఎంసి కమిషనర్, ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మరియు ఏసి (శానిటేషన్) రఘు ప్రసాద్‌లతో కలిసి సందర్శించారు. సరస్సులో గణేష్ విగ్రహాల నిమజ్జనం తర్వాత జరుగుతున్న పనులను జిహెచ్ఎంసి ఆర్ వి కర్ణన్ పరిశీలించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి, కమిషనర్ సరస్సు, దాని పరిసరాల ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, నీటి నాణ్యతను పెంచడం, సరస్సు పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని కమిషనర్ కర్ణన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన టివిఆర్ఓ,జిపిఓ.ల ఛైర్మన్ గోల్కొండ సతీష్ పలువురు ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత టి.ఆర్.ఎస్. ప్రభుత్వం అనాలోచితంగా రద్దు చేసిన గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునర్ నిర్మించి,గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసి,రైతులకు,ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా మరల ఆ వ్యవస్థను తీసుకువచ్చి,రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారికి,రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,కమీషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ లోకేష్‌కుమార్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టి.వి.ఆర్.,జి.పి.ఓ.ల ఛైర్మన్ గోల్కొండ సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గోల్కొండ సతీష్ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం రాష్ట్ర వి.ఆర్.ఓ.లు,గ్రామ పరిపాలన అధికారుల పక్షాన జే.ఏ.సి.బృందం ప్రత్యేకంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని,సి.సి.ఎల్.ఏ. లోకేష్‌కుమార్‌లను రాష్ట్ర సచివాలయంలోకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోల్కొండ సతీష్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న వి.ఆర్.ఓ.ల సర్వీస్,ఇతర సమస్యలను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర మంత్రికి విన్నవించారు. జి.పి.ఓ.ల విధి నిర్వహణలో భూకబ్జాదారులు,దళారులు, ఇసుక మాఫియా బృందాలు అడ్డంకులు కలిగించే సందర్భాల్లో,ప్రభుత్వం అండగా ఉండి,అవసరమైతే భూ రక్షణ,అక్రమ ఇసుక రవాణా నియంత్రణకోసం రక్షణ దళాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అందుకు రాష్ట్ర మంత్రివర్యులు స్పందిస్తూ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం చేసేవిధంగా సమావేశాన్ని ఏర్పాటుచేసి,అన్ని అంశాలను చర్చించి,పరిష్కరించే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రివర్యులు తగిన హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర మంత్రిని కల్సిన వారిలో డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రమోహన్,ప్రధాన కార్యదర్శి ఖానాపూర్ చంద్రకళ,ఉపేందర్‌రెడ్డి, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్,రమణరెడ్డి,రామకృష్ణారెడ్డి, రాజేష్,టివిఆర్ఓ పల్లెపాటి నరేష్, వైస్ ఛైర్మన్ చింతల మురళి, జే.ఏ.సి. నాయకులు శేఖర్,నరసింహరెడ్డి,,మేడ్చల్ జిల్లా నాయకులు శ్రీహరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కమిషన్ మాజీ సభ్యుడికి ఎమ్మెల్యే పరామర్శ



అమీర్ పేట,మేజర్ న్యూస్:మైనార్టీ కమిషన్ మాజీ సభ్యుడు సురేందర్ సింగ్ తండ్రి జీవన్ సింగ్ ఇటీవల కాలం చేశారు.ఈ క్రమంలో మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బికెగూడలోని వారి నివాసానికి గురువారం వెళ్ళారు.సురేందర్ సింగ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.దేవుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి,అశోక్ యాదవ్,పీయూష్ గుప్తా,వేణు గౌడ్,గోపిలాల్ చౌహాన్,బాబా,గుడిగె శ్రీనివాస్ యాదవ్,ఆకుల రాజు,హరిసింగ్,కుమార్, సత్యనారాయణ తదితరులున్నారు.

# మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత పరిష్కారానికి చర్యలు

● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ● మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరికి కృతజ్ఞతలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుప త్రిలో సిబ్బంది కొరతను పరిష్కారానికి చర్యలు తీసుకుంటాన ని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఈ ఆసుపత్రిలో అభివృద్ధి సొసైటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేను, ఆసుపత్రి సిబ్బంది, అధికారులు పూలబొకే అందజేసి, శాలువాతో సన్మా నించి ఘనంగా స్వాగతించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య అధికం గా ఉండటంతో, సేవలందించే సిబ్బంది కొరత కూడా పెరిగిం దన్నారు. నర్సులు, సపోర్టింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది నియామకం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. బయోమె డికల్ వేస్ట్ నిర్వహణకు బిల్లుల చెల్లింపులు, బోర్ వెల్ మరమ్మ తులు, నీటి సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించాలన్నా రు. ఇటీవల మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఈ ఆసుపత్రిని సందర్శించి, మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించినం దుకు ఆయనకు, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియ జేశారు. గత సమావేశంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ మరమ్మతు, వైద్య పరికరాల ఏర్పాటు, ఆపరేషన్ థియేటర్ మోడిఫికేషన్, సివిల్ వర్క్స్, ఆర్.ఓ.ఆర్. ప్లాంట్ ఏర్పాటు, సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు, మెకానైజ్డ్ లాండ్రీ సౌకర్యం, రక్తబ్యాంకు ఏర్పాటుకు చర్యలు, తెలంగాణ డయాగ్నస్టిక్స్ టీ-హబ్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను మరింత మెరుగుపర్చే విధానాలు, మురికి వాడల లో కమ్యూనిటీ మెడిసిన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, 'సదరం సర్టిఫికేట్' అవసరమయ్యే రోగుల కోసం ప్రత్యేక సిబ్బం ది నియామకం, ఆసుపత్రి ప్రాంగణంలో వీధి కుక్కల సమస్య నివారణ, లయన్స్ క్లబ్ సహకారంతో మౌలిక వసతుల అభి వృద్ధి, ఆసుపత్రి శుభ్రత కోసం ప్రత్యేక చర్యలు, ల్యాబ్ సదుపా యాల మెరుగుదల, ఏసీలు, జనరేటర్ల నిర్వహణ, బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో వచ్చే రోగుల కోసం ప్రత్యేక కౌంటర్లు,మందుల కొరత లేకుండా తీసుకోవాల్సిన చర్యలను ఎమ్మెల్యే వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ గీత, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మల్కాజిగిరి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీ త, ఏఓ డాక్టర్ సంగీత్ కుమార్, ఆర్ఎంవో శివకిరణ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాధా, ప్రిన్సిపల్ మహా లక్ష్మి ,ఆర్ఎంవో పల్లవి ,హాస్పిటల్ అడ్మినిస్ట్రే షన్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్రనాథ్ వైస్ ప్రిన్సి పల్ డాక్టర్ ఎంఎం బేగ్, లయన్స్ క్లబ్ సభ్యు డు దొంతి శ్రీనివాస్, మహిళా సంఘాల ప్రతి నిధి స్వప్న, బిఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, మేకల రాముయాదవ్, ఉపేందర్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్, మండలి చిన్నయాదవ్,నవాబ్, బద్ధం హేమంత్ రెడ్డి, పరమేష్, శివగౌడ్, , హేమంత్ పటేల్, శ్రీనివాస్, వాసు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**డిప్యూటీ కమీషనర్**




చందానగర్,మేజర్ న్యూస్ : సకాలంలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు,ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని చందానగర్ సర్కిల్ డీసీ శశికళ అధ్యక్షతన గురువారం రెవెన్యూ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్స్,బిల్ కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో 2024%-%25 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు, ట్రేడ్లైసెన్స్ ఫీజులపై డీసీ చర్చించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని షాప్ లకు ట్రేడ్ లైసెన్స్ జారీ చేసి టాక్స్ వసూలు చేయాలని,అదేవిధంగా ఇంటి పన్ను చెల్లించని వారికి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

## లిహార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విద్యార్థినికి ఆర్థిక సాయం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం దాత అంకం రమేష్ తను పుట్టినరోజు సందర్భంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థిని నవ్యశ్రీకి రూ.10,000 ఆర్థిక సాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్, హేమావతి నగరానికి వలస వచ్చి చింతల్ లో అద్దె ఇంటిలో నివాసం ఉంటన్నారు. నవ్య శ్రీ తండ్రి అరోగ్య పరిస్థితి బాగలేనందున తల్లి ఇళ్లల్లో పనిచేసుకుంటూ ఇద్దరు కూతుర్లని చదివించుకుంటుందని తెలిపారు. పెద్దమ్మాయి నవ్య శ్రీ, (సుచిత్ర) లయోలా కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నదని, రెండో కుమార్తె పదో తరగతి చదువుతున్నదన్నారు. పిల్లలను చదివించుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలబడిన దాత రమేష్ తన పుట్టినరోజున హంగులు ఆర్భాటాలకు పోకుండా ఒక విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ మూడే లక్ష్మీదేవి దేవి, కుల్లాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా కానుకగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీని దసరా కానుకగా ప్రభుత్వంలో విలీనం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈమెరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో గురువారం జరిగిన టిజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను విస్మరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా దాదాపు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. సింగరేణి తరహా లోనే ఆర్టీసీ ఉద్యోగులకు లాభాల్లో వాటాను కేటాయించాలన్నారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘాన్ని ప్రభుత్వం ఇప్పటివరకు గుర్తించకపోవడం విచారకరమన్నారు. ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే బస్సుభవన్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. త్వరలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల మహాసభను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్టు వెల్లడించారు. త్వరలో ముఖ్యమంత్రి, రవాణా మంత్రినీ కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టిసి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండి స్వామి, చంద్రశేఖర్, శ్యామ్ కుర్మ,హరినాథ్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక

# శాంతి భద్రతల పరిరక్షించడంలో విఫలం : ఎమ్మెల్యే



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆరోపించారు. బుధవారం స్వాన్ లేక్ లో స్టీల్ వ్యాపారి రాకేష్ భార్య హత్యకు గురైంది. గురువారం రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టీల్ వ్యాపారి రాకేష్ భార్యను దారుణంగా హత్య చేసిన ఇద్దరు పనివాళ్ళు ను కటినంగా శిక్షించాలని ఆయన అన్నారు. కూకట్ పల్లి లో తరచూ హత్యలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపిల్ల సహస్ర హత్యకేసు, కేపిహెచ్బి లో వృద్ధ దంపతులను కట్టేసి డబ్బులు ఎత్తుకెళ్లారు అని గుర్తు చేశారు.... హెూం మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు పోలీసు శాఖ పై దృష్టిసారించట్లేదు అని అన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతలు పై దృష్టి పెట్టాలని...తప్పు చేయాలన్న ఆలోచనే రాకుండా నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

# 'పరకామణి సేవ' దివ్యమైన ఔషధం!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : తిరుమల తిరుపతి పరకమాణి సేవ దివ్యమైన ఔషధమని, క్రమశిక్షణ ,నీతి , ఆధ్యాత్మికత.పవిత్రత అలవాటు అవుతాయని తెలుగు రాజ్యం ఫౌండేషన్ అధ్యక్షులు గోపరాజు రవికుమార్(రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి)పేర్కొన్నారు. అవినీతి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంఎల్ఏ, ఎంపీలతో పరకామణి సేవ విధిగా చేయించాలని గోపరాజు రవికుమార్ సూచించారు. అవినీతి, హింస, అక్రమాలు, ద్వేషం సమసి పోవాలంటే మనుషులకు ఆధ్యాత్మిక పరిమళం అంటాలని అందుకు పరకమాణి సేవే ఉత్తమ ఔషధమని గోపరాజు రవికుమార్ పేర్కొన్నారు. కొన్నిరోజుల పాటు స్వామి సేవతో తరించడం ద్వారా వ్యక్తిత్వంలో మార్పు సంభవిస్తుందని, మంచి పనులు చేసేందుకు ఈ దైవ శక్తి దోహదపడుతుందని రవి పేర్కొన్నారు.

# సనత్‌నగర్‌లో విద్యుత్ సరఫరాకు ఆటంకాలు లేకుండా చర్యలు



సనత్ నగర్,మేజర్ న్యూస్:సనత్‌నగర్ డివిజన్‌లోని రాజరాజేశ్వరి నగర్, కైలాష్ నగర్‌లలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు బంజారాహిల్స్ సర్కిల్ అధికారులు చర్యలు చేపట్టారు.సర్కిల్ ఎస్ఈ కరుణాకర్ బాబు, డీఈ భీమా నాయక్‌లు తమ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని గురువారం సందర్శించారు.వారికి సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి సహకరించారు.పర్యటనలో భాగంగా విద్యుత్ స్తంభాలపై భారీగా ఉన్న డిష్ కేబుళ్లను తొలగించి,విద్యుత్ లైన్లను క్లియర్ చేశారు.దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడకుండా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం ఎస్ఈ కరుణాకర్ బాబు మాట్లాడుతూ త్వరలోనే 11 కేవీ అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులను పై అధికారులతో మాట్లాడి ప్రారంభిస్తామని తెలిపారు.చుట్టుపక్కల కాలనీలలో విద్యుత్‌కు సంబంధించి ఏ సమస్య వచ్చినా వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు.ఫిర్యాదు అందిన వెంటనే లైన్‌మెన్ సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ వంశీకృష్ణ,సెక్షన్ ఏఈ శేఖర్, లైన్‌మ్యాన్ మల్లేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోట నీలిమకు ఎన్నికల సంఘం నోటీసుపై కాంగ్రెస్ నిరసన

అమీర్ పేట,మేజర్ న్యూస్:పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పంపిన నోటీసుపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరసన తెలిపారు.రసూల్‌పురా చౌరస్తాలో శవయాత్ర,శిరోముండనం వంటి నిరసన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీహార్‌లో ఓట్ల చోరీ అంశాన్ని రాహుల్ గాంధీ బయటపెట్టినందుకు ఈసీఐ కావాలనే కొత్త డ్రామాకు తెరలేపిందని ఆరోపించారు.రాహుల్ గాంధీ ప్రతిష్టను దిగజార్చేలా సీనియర్ నాయకురాలైన కోట నీలిమకు ఈసీఐ తప్పుడు నోటీసులు పంపిందన్నారు.వాస్తవానికి 2017లోనే కోట నీలిమ తన చిరునామా మార్పు కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.ఈసీఐ కావాలనే తాత్సారం చేసిందని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పనిచేయాల్సిన ఈసీఐ ఒక పార్టీకి వత్తాసు పలకడం దురదృష్టకరమని



అభిప్రాయపడ్డారు.తక్షణమే కోట నీలిమకు క్షమాపణ చెప్పి తన హెూదాను కాపాడుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఈసీని డిమాండ్ చేశారు.

## బ్లాక్ బక్ జింక కొమ్ములను అమ్ముతున్న ఓ నిందితుడిని పట్టుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్రమంగా బ్లాక్ బక్ జింక కొమ్ములను అమ్ముతున్న నిందితుడిని ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం వలపన్ని పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... షాహీన్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఖలీముద్దీన్ (54)సంగారెడ్డిలోని సదాశివ్‌పేట్‌కు చెందిన ఇతను,విలాసవంతమైన జీవితానికి అలవాటుపడ్డాడు. పాన్ షాప్‌ను నడుపుతున్నప్పటికి,అందులో అతనికి పెద్దగా లాభాలు లభించకపోవడంతో,బ్లాక్ బక్ జింక కొమ్ములను కొనుగోలుచేసి,వాటినుంచి పౌడర్‌ను తయారుచేసి,రహస్యంగా తనకు తెలిసిన వారికి అధిక ధరకు అమ్ముతుండగా,విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు మాటువేసి జింక కొమ్ముల పౌడర్‌ను చంద్రాయణ్‌గుట్టలోని అబ్బాస్ గ్రౌండ్‌వద్ద అమ్మేందుకు వెళ్ళతుండగా, తమ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, అతన్ని పట్టుకుని,అతనివద్దనుంచి జింక కొమ్ములను స్వాధీనం చేసుకోవడం జరిగిందని,స్వాధీనం చేసుకున్న జింక కొమ్ములను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్‌గౌడ్‌కు అందజేయడం జరిగిందని అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసులో ఇన్‌స్పెక్టర్ ఏ. నాగార్జున, ఎస్.ఐ.లు ఎం. అనంతచారి,కరుణాకర్‌రెడ్డితోపాటు టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తయ్యకు ఆర్థిక సహాయం

## సిఎమ్ఆర్ఎఫ్ (ఎల్ఓసి) ఇచ్చిన పట్నం మహేందర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ వాస్తవ్యుడు మరిబోయన సత్తయ్య గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం సుమారుగా రూ. 6 లక్షల రూపాయల వరకూ ఖర్చు అవుతుందని నిమ్స్ డాక్టర్లు తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వి.టీమ్ అధ్యక్షుడు దేవరింటి మస్తాన్‌రెడ్డికి సత్తయ్య కుటుంబ సభ్యులు తెలియజేసి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన మస్తాన్‌రెడ్డి సత్తయ్యకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డికి విషయం తెలిపాడు. సతీష్‌రెడ్డి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వం నుంచి (సిఎమ్ఆర్ఎఫ్ ఎల్ఓసి) రూ. 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించి ఆపద్బాంధవుడిగా నిలిచారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన పట్నం మహేందర్‌రెడ్డికి, దేవరింటి మస్తాన్‌రెడ్డికి సత్తయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.టీమ్ ప్రధాన కార్యదర్శి రవీందర్ ముదిరాజ్, ట్రెజరర్ ఆదినారాయణ, సతీష్‌రెడ్డి, బొంత రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు,12న సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్ల గురించి వివరించిన డా. బి. వేంకటేశ్వర్‌రావు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అక్టోబర్,12వ తేదిన సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం పోలియో కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఉప వైద్యాధికారులకు,వైద్యా. దికారులకు,,సూపర్‌వైజర్లకు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. వేంకటేశ్వర్‌రావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. బి. వేంకటేశ్వర్‌రావు వారినుద్దేశించి మాట్లాడుతూ అక్టోబరు,12వ తేదిన జరుగనున్న సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ దినోత్సవం పోలియో కార్యక్రమంలో ఐదేళ్ళలోపు వయసుగల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. నవజాత శిశువులకు కూడా వేయాలని,అక్టోబరు,12న ఆదివారం రోజు పోలియో బూత్‌లలో చుక్కలు వేస్తారని,13నుంచి 15వ తేదివరకు ఇంటింటికి సందర్శనచేసి,పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఐదేళ్లలోపు వయస్సుగల ఉన్న ప్రతి ఒక్క శిశువులకు కూడా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బందిని,ఆరోగ్య కార్యకర్తలను ఆశా కార్యకర్తలను,మహిళా గ్రూప్‌లను భాగస్వామ్యంచేసి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.ఓ.డా. మురారి,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శిభ హయత్,జిల్లా ఉప వైద్యాధికారులు డా. విజయ పూర్ణిమ,డా. గీతా, డా. విజయలక్ష్మి,డా. నాగేంద్రబాబు,డా. సుధ,ప్రోగ్రామ్ అధికారులుడా. వినోద్,డా. రాధిక ,డా.రాకేష్, డా. పూనమ్,డెమో కె.శ్రీనివాసులుతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "బాలలూ..జీవితాన్ని ప్రేమించండి"–డా.లక్కరాజు నిర్మల



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ం గురుకుల పాఠశాల పిల్లలకు 'విశ్వనియమాలు విశ్వరహస్యాలను వివరించారు ప్రముఖ రచయిత్రి డా.లక్కరాజు నిర్మల మాట్లాడుతూ అనుకున్నది సులభంగా సాధించేదిఎలా?అనే అంశంపై గమ్యాలను చేరడం 'పై బాలలకు వివరించారు. అనుకున్నది సాధించలేనప్పుడు చేతులు ,కాళ్ళు కోసుకుని అధైర్యంతో నిరాశతో పిల్లలు బాధపడవద్దని , బాలలకు ధైర్యాన్ని నూరిపోసారు. చేతులు, కాళ్ళను దెబ్బతీసుకుంటే వచ్చే జన్మలో అవే లేకుండా పుట్టే ప్రమాదం ఉందని అన్నారు. అనుకున్నది సాధించవచ్చునని తెలిపారు. చాంద్రాయణ గుట్టలోని ఈ పాఠశాల లోని 600మంది విద్యార్థులకు జీవితాన్ని ప్రేమించడం , గెలుపు రహస్యాలపై మోటివేషన్ క్లాస్ తీసుకున్నారు డా.లక్కరాజు నిర్మల.ప్రకృతిలో గడపడం వల్ల ప్రకృతిలోని పంచభూతాలు మనలోని పంచభూతాలను ఉత్తేజపరుస్తాయన్నారు. ఎనర్జీ రీఛార్జ్ అవుతుందన్నారు.

## 'నిశ్శబ్ద మాధుర్యం' కవిత్వం ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వంశీ–సినారె విజ్ఞానపీఠం ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో పుస్తకావిష్కరణ జరిగింది. గుడ్లదొన సాయి చంద్రశేఖర్ రచించిన 'నిశ్శబ్ద మాధుర్యం' కవితాసంపుటి ఆవిష్కరణ సభ జరిగింది.కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ,కవి ఆచార్య ఎన్.గోపి మాట్లాడుతూ కవి తొలి తొలకరి కవిత్వం నిశ్శబ్ద మాధుర్యమని ప్రశంసించారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు డా.వంగూరి చిట్టెన్ రాజు, డా.ఎస్.రఘు(ఓయూ), డా.గిన్నారపు ఆదినారాయణ(ఓయూ) –పాల్గొని కవిత్వ మాధుర్యాన్ని వివరించారు.సామాజిక స్పృహ, మానవీయ వ్యవస్థ, అహింసలపై కవి 100కవితలకు పైగా అందివ్వడం పై సాహితీకారులు హర్షం వ్యక్తం చేసారు. 'వంశీ' వ్యవస్థాపకులు డా.వంశీరామరాజు–డా.తెన్నేటి సుధాదేవి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. వీఆర్‌కే ఫణి, డా.ఆర్.శంకర్, జ్యోతిర్లత ఆధ్వర్యంలో ఈ సందర్భంగా సినీసంగీత విభావరిని నిర్వహించారు.

## సీతాఫలమండి శుభాష్ చంద్రబోస్ నగర్ లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్‌ల అందజేత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గము సీతాఫలమండి డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని 28 మంది లబ్దిదారులకు రెండు పడక గదుల ఇళ్ళను బుధవారం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి ఆదం సంతోష్ తో కలిసి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని మంత్రి క్వాటర్స్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ పేద వాడి కన్నీరు తుడవడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేదల కన్నీళ్లు తుడిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

# కుండపోత వర్షం

● హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో జోరువాన ● నీటమునిగిన హయత్ నగర్ బస్‌డిపో, కోర్టు, విజయవాడ హైవేపై పలు ప్రాంతాలు
● హైవే రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ● వరద నీటిలోనే పలు కాలనీలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో మధ్యాహ్నం తర్వాత వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ముఖ్యంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం, హయత్‌నగర్, మన్సూరాబాద్ తోపాటు పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. అతి భారీ వర్షంతో చాలా రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది. పలుచోట్ల రోడ్లు చెరువులను తలపిస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షానికి విజయవాడ–హైదరాబాద్ హైవేపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

**హయత్ నగర్ డివిజన్‌లో..** హయత్‌నగర్‌లో మధ్యాహ్నం ప్రారంభమైన భారీ వర్షం 3 గంటల వరకు దాదాపు 8.8 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. డివిజన్ పరిధిలోని హయత్ నగర్ బస్ డిపో, కోర్టు, ఫైర్ స్టేషన్ ప్రాంతాలన్నీ నీటి మునిగాయి. భాగ్యలత కాలనీతోపాటు అక్కడ ఉన్న హైవేపై పూర్తిగా నీరు చేరి వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా మారింది. అనుమల్ హయత్ నగర్ తోపాటు ఓల్డ్ విలేజ్, డివిజన్ పరిధిలోని పలు కాలనీలు జలమయమయ్యాయి.

**మన్సూరాబాద్ డివిజన్‌లో..** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు నీటమునిగాయి. డివిజన్ కేంద్రంతోపాటు కామినేని ఆస్పత్రి వెనుకవైపు ఉన్న కాలనీల్లో వరద ప్రవాహం భారీగా చేరింది. ముఖ్యంగా బాగ్ హయత్ నగర్ పరిధిలోని విజయనగర్ కాలనీ పూర్తిగా వరద నీటిలో మునిగింది. హయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోనూ వరద చేరింది. డివిజన్ పరిధిలోని పలు కాలనీలు చెరువులను తలపించాయి.

**భారీగా ట్రాఫిక్ జామ్..** మధ్యాహ్నం నుంచి వర్షం దంచికొట్టడంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లు వరదతో నిండాయి. కాగా, హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వరద వచ్చి చేరడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా భాగ్యలత ప్రాంతం, హైవే బవార్చి వద్ద, మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ రింగ్ రోడ్డు ప్రాంతంపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాలు వెళ్లేందుకు వీలుకాలేదు. కాగా, ట్రాఫిక్, పోలీస్ అధికారులు వాహనదారులు వర్షానికి వేగంగా వెళ్లకూడదని చెప్పారు. భారీ వర్షాల దృశ్యా అవసరమైతేనే రోడ్లపైకి రావాలని సూచించారు.



ఎండోమెంట్స్ కమిషనర్ సీనియర్ ఐఏఎస్ అధికారిణి %డ% ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శైలజా రామయ్యర్ ఈరోజు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఈ ముఖ్యమైన బాధ్యతను చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమెను అభినందించారు. ఆమె సమర్థవంతమైన నాయకత్వంలో ఎండోమెంట్స్ శాఖ పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తుందని మరియు పరిష్కరిస్తుందని తాను బలంగా నమ్ముతున్నానని కూడా ఆమె అన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ యువ నాయకుడు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీ ర్ రెడ్డితో కలిసి పార్టీ యువ నాయకుడు జక్కిడి రఘు వీర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నట్లు రఘువీర్‌రెడ్డి తెలిపారు.

## యశోద ఆసుపత్రిలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్–ఎస్.పి.హెచ్.ఓ.,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు–సూపర్‌వైజర్ల సమావేశం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యశోద ఆసుపత్రిలోని ఆడిటోరియంలో బుధవారం ప్రొగ్రామ్ ఆఫీసర్స్,ఎస్.పి.హెచ్.ఓ.స్,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,సూపర్‌వైజర్‌ల సిబ్బందితో డి.ఎం.అండ్ హెచ్.ఓ. ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసవ,స్త్రీ,శిశు ఆరోగ్యం,సమగ్రా టీకా కార్యక్రమాలు,జనని శిశు సురక్షా,రాష్ట్రీయ బాల సౌర్య ,జనని సురక్ష యోజన, ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, అసంస్థాన కారాణాలు,క్యాన్సర్,డయాబెటి స్, గుండె జబ్బుల నివారణ,నియంత్రణ,ప్రధాన మంత్రి జాతీయ డయాలిసిస్ కార్యక్రమం,జాతీయ మానసిక ఆరోగ్య,సమగ్ర వ్యాధి పర్యవేక్షణ,జాతీయ టి.బి. నియంత్రణ,జాతీయ కుష్ట రోగ నిర్మూలన, జాతీయ వెక్టర్ వ్యాధి నియంత్రణ, జాతీయ ఏయిడ్స్ నియంత్రణ,కార్యక్రమాలపై ప్రత్యేకంగా సమీక్షా సమావేశం జరిగింది. వచ్చే నెల అక్టోబర్,12నాడు జరిగే పల్స్ పోలియా టీకాలు




విజయవంతం చేయాలని డా. వెంకటి కోరారు. 0–5 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని, నవజాత శిశువులకు కూడా వేయాలని,అక్టోబరు,12నాడు ఆదివారం పోలియో బూత్‌లలో పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. జయమాలిని, పి.ఓ. శ్రీకళ, పి.ఓ.ఎన్‌సిడి డా. ఆశ్రిత రెడ్డి, ప్రొగ్రామ్ ఆఫీసర్స్, ఎస్.పి.హెచ్.ఓ.లు,యు.పి.హెచ్.సి. వైద్యులు, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు,సూపర్‌వైజరీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీ హబ్‌ను సందర్శించిన విద్యార్థులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ స్కిల్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం టీ హబ్‌ను సందర్శించారు. విద్యార్థులను టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో జరుగుతున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా ఎంట్రపెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ కోసం టూర్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ డి.మక్ల, విజయలక్ష్మి, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొనగా, ప్రిన్సిపల్ సురేష్ బాబు మార్గ నిర్దేశకంలో కొనసాగింది.

## హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ తరపున నిర్వహించే రెండు రోజుల ట్రాఫిక్ సమ్మిట్ కరపత్రం ఆవిష్కరణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 18,19వ తేదిల్లో నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో రెండు రోజుల ట్రాఫిక్ సమ్మిట్ కార్యక్రమంకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాన్ని గురువారం నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి.జోయల్ డేవీస్,ట్రాఫిక్ హెచ్.సి.ఎస్.సి. ట్రాఫిక్ ఫోరం కన్వీనర్ వి. రాజశేఖర్‌రెడ్డి,ట్రాఫిక్ డి.సి.పి. రాహుల్ హెగ్డ్, డి.సి.పి.ఆర్.వేంకటేశ్వర్లులు సమ్మిట్‌కు సంబంధించిన ప్రత్యేక లోగోను ఆవిష్కరించారు. ఈ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,స్వచ్ఛంధ సంస్థలుకూడ పాల్గొనవచ్చున్నారు.




## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా. ఎస్.ఎం. హుస్సేనీ ఆధ్వర్యంలో గురువారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన అసదుద్దీన్,అన్వరున్నీసా స్మారకార్థం ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. రోగుల సహాయకులకు,బంధువులకు అన్నదానం చేయడంవల్లతన మనసుకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, జిల్లా నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్,ముఖీమ్ ఖురేషి,వైదిక్, శ్రీధర్, బి. శంకర్,అతీక్ బాషా,బి. శివకుమార్, చంద్రశేఖర్,తూంకుంట రాజు,ముస్తఫా,వహీద్, హబీబ్ ఛావూస్, సోఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలోని సిటీ న్యూరో సెంటర్‌లో ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన ట్రాఫిక్ డి.సి.పి. రాహుల్ హెగ్డే



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ పరిధిలో తిరుమలగిరిలోని సిటీ న్యూరో సెంటర్‌లో గురువారం నగర ట్రాఫిక్ డి.సి.పి. –1 రాహుల్ హెగ్డే లాంఛనంగా ట్రాఫిక్ అధికార,సిబ్బంది,కుటుంబ సభ్యులకోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ట్రాఫిక్ అధికార,సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ ,శ్రేయస్సు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరంలో రక్తపోటు, బరువు తనిఖీ, ఈ.సి.జి. ,ఆర్‌బిఎస్.,సీరం క్రియాటినిల్, హీమోగ్లోబిన్, ప్లేట్లెట్ కౌంట్,టోటల్ డబ్ల్యు బి.సి. కౌంట్‌వంటి పలు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఇందులో సుమారు 250నుంచి 300 మందివరకు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ.సి.పి. ఎన్. శంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ క్లియర్ చేసిన అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః భారీ వర్షంతో హైవే రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా హయత్ నగర్ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ కాగా, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.